RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 257 పేజీలు - 08 శనివారం 09 ఆగస్టు 2025

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

### - సిఎస్‌ను కోరిన హరీష్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 8: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.



## భారీ వర్షాలతో నగరంలో

# ఇక్కట్లు

**అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం**

**పొంగి ప్రవహిస్తున్న మూసీ నది**

**ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు**




తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 8: హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలా వుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం మిగతా2లో...

## 'దౌత్య సంబంధాలను పటిష్టం

# చేసుకుందాం'..

**పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ**

**ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించుట్లు ప్రకటన**



తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 08: ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించి నట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

## మాటల్లేవు..

# మాట్లాడుకోవడాలు లేవు

**భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు**



తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 08: భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చిపోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ మిగతా2లో...



## 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

**ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు**

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు**

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 8: బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇష్టపికే ఈ విషయం మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్‌లో

# వేల కోట్ల వల

**వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్**

**ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి**

**భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు**

**అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది**

**ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే**

**సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు**

**సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్**

**సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్**



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08: సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిట్ అధికారుల మీద తనకు నమ్మకం లేదని అన్నారు. ఫోన్ ట్యాఫింగ్ కేసులో సిట్ విచారణకు బండి సంజయ్ హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ పై తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ విచారణలో సమర్పించారు. మార్గమధ్యలో ఖైరతాబాద్ హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్లు, విచారణ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలు మిగతా2లో...

## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

తొలి అక్షరం/బెంగళూరు,ఆగస్టు 08: ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు మిగతా2లో...

## ఉజ్వల్ యోజనకు

# సబ్సిడీ కొనసాగింపు

**చమురు కంపనీలకు**

**30 వేల కోట్ల**

**సబ్సిడీ చెల్లింపు**

**కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం**



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 08:ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకు (ఓఎంసీలు) కు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగేనష్టాలను భర్తీ చేయడానికి మిగతా2లో.



## సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

**ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

తొలి అక్షరం/విశాఖపట్నం, ఆగస్టు 08: సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో మిగతా2లో.

## కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు



2లో

# మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

(మొదటి పేజీ తరువాయి)

ఆడుతున్నాయని, ఎన్ని ఆధారాలు ఉన్నప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ కుటుంబంలో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకు అప్పగిస్తే మొత్తం బయటపెడతామని సూచించారు. విచారణకు రావాలని గత నెల తనకు సిట్ నోటీసులు ఇచ్చిందని, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా విచారణకు రాలేకపోతు న్నట్లు చెప్పానని అన్నారు. ఇవాళ సిట్ విచారణకు హాజరై అడిగిన వివరాలు ఇచ్చానని, తన వద్ద ఉన్న రికార్డులు, ఆధారాలు సిట్ కు అందజేశానని తెలియజేశారు. కేంద్రమంత్రిగా, బాధ్యత గల పౌరుడిగా ఆధారాలు సమర్పించానని, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ను మొదట బయటపెట్టిందే తాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కు మొదటి బాధితుడిని తానే అని అన్నారు. తన కుటుంబ సభ్యులందరిపై ఫోన్లపై నిఘా పెట్టారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటువంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# కెటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 8:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు- లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

# సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 8:** దేశంలో సైబర్ సెక్యూరిటీకి రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో శుక్రవారం జోహో కార్పొరేషన్‌కు చెందిన మ్యానేజ్ ఇంజిన్ నిర్వహించిన షీల్ ఎన్ఎక్స్ జీ 2025 - సీఐఓ కనెక్ట్ సిరీస్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నెలకు 1,200 కుపైగా కేసులు పరిష్కరిస్తోంది. అత్యధిక శిక్ష విధింపు రేటు నమోదు చేసిన ఈ బ్యూరోను జిల్లాల స్థాయికి విస్తరిస్తున్నామని, స్టార్టప్‌లకు, గ్రామీణ ప్రాంత యువతకు సైబర్ మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాయని అన్నారు. జోహో సంస్థ తీసుకుంటున్న గ్రామీణ అభివృద్ధి మార్గాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు.పట్టణ-గ్రామీణ మధ్య సాంకేతిక అంతరాన్ని తగ్గించాలన్న దిశగా ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. డిజిటల్ పరిణామాల దృష్ట్యా డిజిటల్ ఇండియా యాక్ట్, డిపిడిపి యాక్ట్ అమలు కీలకమని పేర్కొన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఫెలోషిప్, సైబర్ హైజీన్ విద్య, ఏఐ ఆధారిత శిక్షణలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. నమ్మకం, బాధ్యత, భాగస్వామ్యం -ఇవే భవిష్యత్ సైబర్ సెక్యూరిటీకి పునాది కావాలని మంత్రి పేర్కొన్నారు. సైబర్ ముప్పులు, భద్రతలపై దేశవ్యాప్తంగా ఉన్న సీఐఎస్‌ఓలు, నిపుణులు, విధాన నిర్ణేతలు ఈ వేదికలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ నిపుణుడు డా. పావన్ దుగ్గల్, ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు, జీరో ట్రస్ట్ ఆర్కిటెక్చర్, సప్లై చైన్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు.2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంజెవై) వినియోగదారులకు రూ. 12 వేల సబ్సీడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది.అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటువంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు.అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హెూస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు ఇన్సులేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ డిపాజిట్ ను కవర్ చేస్తుంది.ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు.అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండన్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300 కు పెంచారు.ఉజ్వల యోజన లబ్దిదారులలో ఎల్ పిజి సగటు తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019-20లో మూడు రీఫిళ్లనుంచి 2022.23లో సగటు వినియోగం 3.68 కి పెరిగింది. 2024-25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

# భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 8:** ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# షాద్ నగర్ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా రక్షాబంధన్ గురించి గొప్పగా మాట్లాడారు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 08:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు రాఖీని కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ పండగ విశిష్ట తను తెలియ చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమిని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. అని మరియు అన్నయ్య కూడా ఆ చెల్లి లేదా అక్కయ్య బాధ్యతను తీసుకోవాలని తెలియ పరచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడుకి సంగిబావంగా వలిగొండ నుండి భువనగిరికి ర్యాలీ......



**తొలిఅక్షరం/వలిగొండ ఆగస్ట్ 08:**వలిగొండ నుండి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అయిన రామచంద్ర రావు గారికి సంఘీభావంగా వలిగొండ నుండి బైక్ ర్యాలీ భువనగిరికి బయలుదేరారు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఫస్ట్ టైం భువనగిరికి వస్తున్నందున కార్యకర్తలు అధిక సంఖ్యలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన ఆధ్వర్యంలో బయలుదేరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి కార్యకర్తలే పట్టుకొమ్మలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు వివిధ గ్రామాల అధ్యక్షులు ర్యాలీగా బయలుదేరారు ఈ కార్యక్రమాలో పాల్గొన్న తానేష్ గౌడ్ మందుల నాగరాజు దయాకర్ రాచకొండ కృష్ణ బచ్చు శ్రీనివాస్ ఎదురుగండ్ల వెంకటేశం జంగయ్య వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెకొతపెల్లి పల్లె దవాఖానను సందర్శించిన నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ అధికారులు



**పెద్ద వంగర ఆగస్టు 8 (తొలి అక్షరం):** మండల కేంద్రంలో గల వడ్డే కొత్తపెల్లి గ్రామ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరమును ప్రత్యేకంగా నేషనల్ హెల్త్ సిస్టం రిసార్ట్స్ సెంటర్ అధికారులు తనిఖీ చేయడం జరిగింది తనిఖీలో భాగంగా గ్రామంలో అందిస్తున్నటువంటి పేద ప్రజలకు వైద్య సేవలు మరియు పేద ప్రజలకు వస్తున్న జబ్బులు సెంటర్ లో ఇస్తున్నటువంటి వైద్య పరీక్షలు ఈ యొక్క దావఖానలో రోజువారీగా వస్తున్నటువంటి రోగుల పట్టికను రోగులకు ఇచ్చే మందులు దవాఖానలో ఉన్నటువంటి ఇంపాస్ట్రీచర్ గురించి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణి. (కేరళ) డాక్టర్ గంగాధరన్. (తమిళనాడు ) మహబూబాబాద్ జిల్లా ఆపిసర్ డాక్టర్ నీలోహన. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత. జిల్లా క్వాలిట్ మేనేజర్ సురేష్.సి ఎచ్ ఓ డాక్టర్ రాజ్ కుమార్. ఎ ఎన్ ఎం జోష్నా. బూబా. ఎచ్ ఎ హేమ. ఆశవర్కర్స్ రజిత. పుష్ప. హేమలత. పంచాయతీ కార్యదర్శి పరమేష్. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొలనుపాకలో పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో టైగర్ ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్, స్వేచ్ఛ, స్వాతంత్ర, సమానత్వం కోసం, పెత్తందారీ వ్యవస్థపై రాజీలేని పోరాటం చేసిన పోరాట యోధుడు, బహుజన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు, సామాజికవేత్త అని పేర్కొన్నారు. ఆనాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించే వారిని ఎదిరించి తన సొంత పాలన వ్యవస్థను స్థాపించుకొని ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్కులు, కరణం పటేళ్లు, భూస్వాములు, పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు. పండుగ సాయన్న మాయాదిలో ఎల్లప్పుడూ ఉంటాడని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ

- **కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కక్కెర లక్ష్మి-మల్లయ్య వారి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి హాజరైన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపిరెడ్డి, కదురు సాంబయ్య,రామాలయ కమిటీ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గ్రామాలకు శిరీష రాము,డైరెక్టర్ కొత్తకొండ గణేష్,కక్కెర్ల నాగయ్య, తాళ్లపల్లి భాస్కర్,పొట్లపల్లి వీరస్వామి, మూసిన సారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "నేను నీకు రక్ష,నువ్వు నాకు రక్ష "మనమందరం దేశానికి రక్ష".

**సెయింట్ థరీస్సా లో అడ్వాన్స్డ్ రాఖీ పండుగ సంబరాలు.**

**- పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ చల్లా మమత- యాకుబ్ రెడ్డి.**



**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో రాఖీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పాఠశాలలోని విద్యార్థులకు రాఖీ కట్టి సోదర ,సోదరీ భావాన్ని వ్యక్తం చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ చల్లా మమత- యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ, తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాలకు అందించే విధంగా ,సోదరీ, సోదర, భావంతో మెలగాలని స్ఫూర్తినిచ్చేది రాఖీ పండుగ ఉద్దేశం అని ప్రసంగించారు . భావి భారత పౌరులను తీర్చిదిద్దే విద్యాలయంలో క్రమశిక్షణతో పాటు మానవత్వం విలువలను పెంచే విధంగా విద్యార్థులకు,ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తున్న విద్యా సంస్థ సెయింట్ థెరిస్సా హై స్కూల్, ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, సెయింట్ థెరిస్సా హై స్కూల్ లోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం మాలోత్ దేవేందర్ నాయక్, ముత్తునేని రమేష్, ఊడుగుల శ్రీకాంత్, లావణ్య, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పోలీస్ స్టేషన్ లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ఎస్ లింగయ్యని, మరియు దేశసేవలో భారత ఆర్మీలో గౌరవప్రదమైన ఉన్నత పదవులలో విధులు నిర్వహించి ఇటీవలే పదవీ విరమణ పొందిన లోడి మల్లికార్జున్ ని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,రంగ పరుషరాములు,లోడి రవి, యాస గోవర్ధన్ రెడ్డి, మొలుగూరి రాజు,లోడి నిఖిల్,ఎండీ హైమద్, పంజాల రాజు,జెట్ట కిరణ్,లోడి మహేష్,లోడి మణికంఠ, మాంద్ర రాకేష్, పబ్బతి సంజయ్,కోరే దుర్గప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శివాని వివాహం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం జలాలుపూరు గ్రామానికి చెందిన ఈరేకార్ నాగరాజు కూతురు శివాని వివాహం సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. వీరితోపాటుగా నర్సింహాలు మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, నిరుగొండ రమేష్,యాదగిరి, బాలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు వరలక్ష్మీ వ్రత పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**వరలక్ష్మీ వ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మీ కటాక్షము ఆలేరు నియోజకవర్గ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లావేళలా ఉండాలని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని అమ్మ శ్రీ వరలక్ష్మీ అమ్మవారిని మనస్పూర్తిగా ప్రార్థించిన ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలియజేసారు.

# రేణుక ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న బిజెపి నాయకులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రోజున ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న బిజెపి నాయకులు. దర్శించుకున్నవారిలో బిజెపి ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బిజెపి మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి,ఆత్మకూరు(ఎం)బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్, తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని దీక్ష




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని దీనికి బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరుతూ నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడు తున్న చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కల్లుగీ త కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన హిరేకర్ నాగరాజు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ బాలనరసింహ, మాజీ ఎంపిపి సుధీర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఆలేరు అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ఐలయ్య పుట్టినరోజు వేడుకలు ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగం గౌడ్, జిల్లా నాయకులు భూమాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండలంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో రాఖీ వేడుకలు

**- అన్నా చెల్లెల అనుబంధానికి ఉపాధ్యాయులకు రాఖీలు కట్టిన విద్యార్థులు**



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 8:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ముందస్తు రాఖీ వేడుకలలో ఉపాధ్యాయులకు రాఖీలు కట్టిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అన్నా చెల్లెల అనుబంధం రాఖీ పండుగ ను ఘనంగా జరుపుకుంటు ప్రేమ అనురాగాలను పంచుకొనే ఒక మంచి వేదికగా ఈ రాఖీ పండుగ జరుపుకుంటున్నామని అందులో భాగంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు అన్న చెల్లెల ప్రేమ అనురాగాలతో విద్యను జ్ఞానాన్ని బోధించేందుకు ఒక మంచి మార్గమని అందులో భాగంగా స్కూల్లో ఈ రీతిగా ఐక్యత చాటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చిర్రా నరేష్, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## ఆర్డిఎఫ్‌లో ముందస్తుగా తోబుట్టువుల రాఖీ సంబరాలు

**- ఆర్డిఎఫ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చేరాలు**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ఆర్డిఎఫ్ రెడ్లవాడ హైస్కూల్లో రాఖీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పాఠశాలలోని విద్యార్థులకు రాఖీ కట్టి సోదర ,సోదరీ భావాన్ని వ్యక్తం చేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి.హెచ్. చేరాలు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాలకు తీసుకువెళ్లాలని ,సోదరీ, సోదర భావంతో మెలగాలని స్ఫూర్తినిచ్చేది రాఖీ పండుగ ఉద్దేశం అని ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .పాఠశాల ఇన్చార్జులు కే. రవి ,రాజు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీఎం కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం రోజు ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రెస్ మీట్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పత్రిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్, కులగణాలు పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ రాలేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సొంత నాయకులే రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు. కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం ఇస్తన్నవు. ఆ మాట ఎక్కడికి పోయింది. బీసీలకు మంత్రి పదవులు, కార్పోరేట్ పదవులు ఎన్ని ఇచ్చావు. రేపు 14 తారీకు కరీంనగర్లో పార్టీలకతీతంగా బీసీ గర్జన నిర్వహించబోనున్నామని బీసీలను దళాలు చేసిన పార్టీ కాంగ్రెస్ అఖిల పక్ష నాయకులతో ధర్నా నిర్వహిస్తే, బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**● పలుచోట్ల అన్నదాన పండ్ల పంపిణీ కార్యక్రమాలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఆగస్టు 08:**బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు ఆర్ఎస్ కే ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి కార్యకర్తలు, నాయకులు అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అభిమానులు కార్యకర్తలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ చోట్ల అన్నదాన కార్యక్రమాలు పండ్ల పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. సమాజ సేవలో ముందుండి తనదైన శైలిలో నిరుపేద విద్యార్థుల చదువులకై, నిరుపేద కుటుంబాలకు మరియు వృద్ధులకు చేయూతనందిస్తూ జిల్లాలో మంచి పేరుని సంపాదించుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీనివాస్ కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సమాజసేవ కార్యక్రమాలు చేసి అందరూ ఆశీస్సులు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఎప్పటికీ నాపై ఇలాంటి ప్రేమ అభిమానులు చూపాలని కోరారు. భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేసేందుకు ముందు ఉంటానని సందర్భంగా అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం దీక్ష చేపట్టిన సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**● సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని భువనగిరి జిల్లా కేంద్రంలో దీక్ష చేపడుతున్న సిపిఎం నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీలో ఆమోదించిన 42% రిజర్వేషన్లను వెంటనే పార్లమెంటులో బిల్లు ఆమోదింప చేయాలని శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష చేయాలనుకున్న సిపిఎం నాయకులు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ ఇతర జిల్లా నాయకత్వాన్ని అరెస్టు చేసి దీక్ష కార్యక్రమాన్ని భగ్నం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో దీక్ష చేయవచ్చు కానీ సిపిఎం నాయకులు జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం దీక్ష చేయడాన్ని ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకోవడంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించవలసి వస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ నాయకులు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఫోటోల ఫోజుల కోసం ఢిల్లీలో ఫోటోలు దిగడం కాదు నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కింది స్థాయిలో జనంలోకి వెళ్లి ప్రజా పోరాటాన్ని నిర్మించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు. కేవలం బీసీ రిజర్వేషన్లను నినాదాలకి పరిమితం చేస్తే భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఆయనతోపాటు మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్ ,గనగాని మల్లేష్, బొబ్బిలి యాదగిరి ,చిన్న రాజేష్, కాసుల నరేష్, తదితరులు ఉన్నారు.

## 13న ఆలేరులో చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సు

**● ముఖ్య అతిథిగా హాజరు కానున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం శారాజీ పేట గ్రామంలో పెన్షన్ దారులతో ప్రచార సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఆగస్టు 13వ తారీఖున పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పెన్షన్లు పెంచాలనే డిమాండ్తో జరుగబోతున్న చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సుకు ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి విచ్చేస్తున్నారు కావున ఆలేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు గీత కార్మిక నేత కార్మిక బీడీ కార్మిక పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జన జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య మాదిగ విహెచ్పిఎస్ ఆలేరు మండల కన్వీనర్ సిద్ధారెడ్డి, దూడల బాలరాజ్ గౌడ్, నరసింహాచారి, కళ్లెం యాదగిరి, పుట్టల యాదగిరి, దూడల వీరస్వామి, పరిపూర్ణ చారి, లక్ష్మణ్ గౌడ్, పుట్టల మల్లయ్య, సత్తయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం పూజలు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఈవ్రతంలో పాల్గొన్న మహిళలందరికీ వాయనాలు ఒక్కరికీ ఒక్కరు ఇచ్చిపుచ్చుకోవడం జరిగింది. ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ శ్రావణ మాసంలో శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలందరూ వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించుకుంటారు. ఆ అమ్మవారిని గౌరమ్మ రూపంలో కొలుచుకొని అమ్మవారిని ప్రత్యేక అలంకరణలు చేసి ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి అమ్మవారికి అనేక రకాల నైవేద్యాలను సమర్పించి వ్రతం నిర్వహించి మహిళలందరూ వాయినాలు ఇచ్చిపుచ్చుకుం టారు. శ్రీలక్ష్మీదేవి అష్ట అవతారాలలో వరలక్ష్మి ఒకరు వరాలిచ్చే తల్లి వరలక్ష్మిగా భక్తులు కొలుస్తారు. వివాహమైన స్త్రీలు కుటుంబ శ్రేయస్సు కోసం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతం ఆచరించడం వల్ల వివాహాలు జరిగిన మహిళలందరూ దీర్ఘ సుమంగళీగా ఉంటారని అలాగే అష్టశ్వర్యాలైన సంపద,భూమి, శిక్షణ,ప్రేమ, కీర్తి,శాంతి,సంతోషం,శక్తి వంటివి లభిస్తాయని అన్నారు. ఆ జగన్మాత అమ్మవారి ఆశీర్వాదంతో భువనగిరి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో మహిళలు అనసూయ, లక్ష్మి, లావణ్య,నాగమణి, రమణ,రేవతి, శ్యామల,సుజాత,ఆదిలక్ష్మి, మల్లమ్మ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రాంతి హైస్కూల్లో అడ్వాన్స్ రాఖీ ఉత్సవాలు

**● నిర్వహించిన క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో విద్యార్థిని విద్యార్థులకు సోదరీ,సోదరా భావంతో మెదిలే విధంగా ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మానవీయ కోణంలోని సత్సంబంధాలను పెంపొందించే విధంగా ఆధునిక ప్రపంచంలో ఆచార సంప్రదాయాలను కట్టుబాట్లను పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అందించే విధంగా అడ్వాన్స్ రాఖీ పండుగను పాఠశాల ఆవరణంలో నిర్వహించడం జరిగింది. క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో విద్యార్థిని విద్యార్థులకు నేను నీకు రక్ష నాకు నువ్వు నక్ష మనందరం దేశానికి రక్ష అంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. ఈ రాఖీ ఉత్సవంలో భాగంగా క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్, బి, రమేష్ పి, సుమన్,జి, సంపత్ సిహెచ్ సూరయ్య, హెచ్, రాజమౌళి, ఏ,సదానందం , డి, శ్రీధర్ ఫిజిక్స్ , కే సుధాకర్, ఈ, మాధవి మేడం, రవళి, శిల్ప, పద్మ, కవిత, పీఈ టి అనిత మేడమ్ లు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిరసన దీక్ష చేస్తున్న సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు సరికాదు

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య
- రిజర్వేషన్ల పై బిజెపి ద్వంద వైఖరి నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 8:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రజాస్వామ్యుతంగా జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు నివసిస్తూ అదేవిధంగా రిజర్వేషన్లపై ద్వంద వైఖరితో అవకాశవాదంగా వ్యవహరిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూటికి 60 శాతం మంది ఉన్న బీసీలకు రాజకీయ,విద్య, ఉద్యోగాల్లో సామాజిక న్యాయం కల్పించడం కోసం ఏర్పాటు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్ పట్ల కేంద్రంలో ఉన్న బిజెపి చోద్యం చూస్తూ మతోన్మాద రంగు పులుముతూ నియంతలా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఉన్న ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అఖిలపక్షాలన్నింటినీ కలుపుకొని ఢిల్లీకి తీసుకెళ్లకుండా రాజకీయ ఉద్దేశంతోటి కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఢిల్లీలో తెలపడం ఏంటని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా నాయకత్వం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన దీక్ష చేస్తుంటే నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, తొలుపునూరి శ్రీనివాస్, గాదె నరేందర్, నాగటి ఉపేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గంటపాక శివకుమార్, పల్లె సత్యం, శానకొండ వెంకటేశ్వర్లు, మెట్టు శ్రవణ్ కుమార్, తుర్కపల్లి నరేష్, పొట్లచెరువు నాగయ్య,కంబాలపల్లి మత్స్యగిరి, పొగాకు భగవాన్, గొరిగే మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి,గట్టు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో రాఖీ దుకాణాల సందడి .




**తొలిఅక్షరం/వలిగొండ ఆగస్ట్ 08:** వలిగొండలోని రాఖీ దుకాణాల దగ్గర కస్టమర్లు వివిధ గ్రామాల నుండి రాఖీ కొనుగోలు చేయడం కోసం భారీగా జనాలు ఉన్నారు అన్నదమ్ములకు అక్క చెల్లెలకు ఈ రక్షాబంధన్ కట్టడం కోసం వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి సొంత ఇళ్ళకి బయలుదేరుతున్నారు నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమందరం దేశానికి రక్ష అనే నినాదంతో మహిళలు విద్యార్థులు ఐక్యంతో ప్రేమకు అనురాగాలుగా పంచేదే ఈ రాఖీ పండుగని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ పాపం ఎవరిది?

- స్టోన్ క్రషర్ యజమానిదా....?
- కాంట్రాక్టర్ దా...?
- కండ్లు మూసుకున్న అధికారులుదా...?
- కంకర లోడ్ తీసుకెళుతున్న ట్రాక్టర్ యజమానులదా....?చూసి చూడనట్లు పోతున్న వాహనదారులదా...?
- కంకర రోడ్డు మీద అస్తవ్యస్తంగా పడి ఉన్నా పట్టించుకోని ప్రజలదా....?





తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
తెలుగు దినపత్రిక

నీర్నెముల బాటసారులకు తప్పని బాధలు

- ఈ పాపం కంకర మిషన్ వారిదా?
- ట్రాక్టర్ వారిదా పని చేయించుకునే కాంట్రాక్టర్ దా?
- బాధ్యత మరిచిన అధికారులదా?
- ప్రశ్నించని ప్రజలదా?

www.tholiaksharam.com
30 Jun 2025 - Page 3

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 8:** చిట్యాల రోడ్డులో ఉన్న స్టోన్ క్రషర్ మిల్లు నుండి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు 20, 40 ఎం ఎం కంకర లోడు మరియు డస్ట్ లోడు తో రామన్నపేట పట్టణము గుండా రామన్నపేట తో పాటు వివిధ గ్రామాలకు వెళుతూ ఉన్నాయి.ఈ సందర్భంలో గుంతల వద్ద,స్పీడు బ్రేకర్ల వద్ద కంకర కింద పడి వాహనదారులను,పట్టణ ప్రజలను ప్రమాదాల బారిన పడేలా చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.డస్ట్ కూడా గాలికి లేచి వాహనదారుల కళ్ళల్లో పడి ఇబ్బందికి గురిచేస్తున్నాయి.ఈ నేపథ్యంలో పలు పత్రికలలో పలుమార్లు వార్త రాసిన సందర్భంలో డస్ట్ లోడ్ తో వెళ్తున్న దుమ్ము పడకుండా డస్ట్ పై నీరు చల్లడం చేస్తున్నారు.కంకర మాత్రం యధాతధంగా రోడ్డుపైన పడి ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నాయి. బాధ్యత మాది కాదన్నట్లుగా వ్యవహరించకుండా ప్రజలు పారా,జబ్బా పట్టుకుని శ్రమ ధానం అయిన చేయాలి లేదా...వెంటనే దయచేసి ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రషర్ యజమానిపై చర్య తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం జరుపుకున్న మహిళలు





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 8:** శ్రావణ మాసంలోని మొదటి శుక్రవారం పురస్కరించుకొని మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి అమ్మవారిని సాంప్రదాయ బద్దంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన ఐదు రకాల నైవేద్యాలను సమర్పించి మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, తమలపాకులు, గాజులతో కూడిన వాయినాలను అందజేశారు. వరలక్ష్మి వ్రత వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఇంటిలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 8:** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేనకాశంతన్ రామరాజు నివాసంలో జరిగిన వరలక్ష్మి వ్రతంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్, ఎమ్మెల్యే సతీమణి ఉమామురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. పూలు, పసుపు, కుంకుమలతో అమ్మవారి ఆశీర్వాదం అందుకున్నారు. ఈసందర్భంగా ఉమామురళీ నాయక్ మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం చేసుకోవడం అనాదిగా వచ్చే ఆచారమన్నారు.వరాలిచ్చే దేవతగా,తమ పసుపుకుంకుములు బాగుండాలని ప్రతి స్త్రీ చేసే వ్రతమే వరలక్ష్మి వ్రతనని అన్నది. ఈ వ్రతం ప్రతి స్త్రీ జీవితంలో ముఖ్య గట్టమన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బిసి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలవల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో అంబోజు మచ్చగిరికి రూ,, 60.000 చెక్కును తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, ఘర్షకోట శ్రీనివాస్, సాయిని అశోక్, మోత్కూరు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 8:** మహబూబాబాద్ జిల్లా, మండలం, జమండ్లపల్లి గ్రామానికి చెందిన మహబూబాబాద్ గౌడ యువజన సంఘము పట్టణ ప్రధాన కార్యదర్శి గా మారగాని సురేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కు సహకరించిన మహబూబాబాద్ జిల్లా గౌడ యువజన సంఘం అధ్యక్షులు బండి దీపక్ గౌడ్, జిల్లాలోని గౌడ యువజన నాయకుల అందరికి పేరు పేరునా ధన్యవాదములు.

# యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

- కరాటే క్రీడాకారులను అభినందించిన గ్రాండ్ మాస్టర్ సాయినాథ్




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 08:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ కరాటే క్రీడాకారులు బద్రీనారాయన్, హరి కృష్ణ,ఐమ్మానుయేల్, దేవ్ మాదేష్, రిషికేష్,హరీష్, గోకుల్ నందన్, మాదేశ్, వేదాంష్ అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ కి ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ మాట్లాడుతూ ఈ నెల 9,10 తేదీన జరిగే కర్ణాటక,శివామోగ్గా ఓపెన్ ఇంటర్నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ -2025 కి మా విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో సంతోషమైన విషయం మా కరాటే క్రీడాకారులను అభినందించడం జరిగింది. అంతర్జాతీయ లో కరాటే టోర్నమెంటులో మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి షాద్ నగర్ పట్టణానికి మరియు యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ కి మంచి పేరు తీసుకొస్తారని వారిని అభినందిస్తున్నాను.ఈ కార్యక్రమంలో యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ గ్రాండ్ మాస్టర్స్ , కరాటే క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల సమయంలో ప్రత్తి పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

- ఏ ఓ గంధం వినయ్ కుమార్





**తొలి అక్షరం/నర్సింహులపేట. ఆగష్టు. 08:** మండలం లోని అక్కిరాల, జయపురం గ్రామ రెవెన్యూ శివారులోని వరి మరియు పత్తి పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ పరిశీలించడం జరిగింది. గత 3-4 రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రత్తి పంటకు నష్టం వాటిల్లే అవకాశం వుంది . ఈ నేపథ్యంలో అధిక వర్షాల వల్ల ప్రత్తి పంటను కాపాడుటకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల్లో ముఖ్యంగా నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించడానికి అంతర కృషి చేయాలి . దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి. ప్రత్తి విత్తుకొని 20- 25 రోజులు దశలో ఉన్న పంటకు ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు 5 - 7 సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అంతర సేద్యం సాధ్యం కానీచో 30 - 35 రోజుల దశలో ప్రొపక్విజలోఫాప్ 10% EC 250 మిల్లీలీటర్లు, పైరీ థియోబాక్ సోడియం 250 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేయడం ద్వారా గడ్డి జాతి, వెడల్పాటి కలుపును నివారించవచ్చు. అధిక వర్షాలకు నల్ల నేలల్లో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి. వేరు కుళ్ళును గమనించిన వెంటనే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటర్ నీటి కలిపి మొక్క మొదళ్ళ లో తడపాలి. అధిక వర్షాలకు లేత పసుపు రంగుకు మారిన మొక్కలకు పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే మొక్కలు సాధారణ స్థితికి చేరతాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణి మరియు మౌనిక పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు

- ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట తొలి అక్షరం రిపోర్టర్ రామన్నపేట నోముల శంకర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 8:** రామన్నపేట మండల పరిసర గ్రామ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలుమండల వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మహిళలు చిన్నారులు పెద్దలు రాఖీ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ.. నోముల శంకర్తొలి అక్షరం రిపోర్టర్ రామన్నపేట

# మండల ప్రజలకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/ నరసింహులపేట ఆగస్టు 08:** సోదరసోదరీ మణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా మండలప్రజలకు, ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు చౌడవరపు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొందించే ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 8:** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన నూకల యాదగిరి కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి తాజా మాజీ సర్పంచ్ పిట్ట.కృష్ణారెడ్డిటిఆర్ఎస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్ నాయకులు కన్నెబోయిన వెంకటేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షకుడు అవిశ్రాంత సేవకుడు కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి కొత్త ప్రభాకర్ రెడ్డి 12 ఏళ్ల కిందట తను నాటిన మొక్కలను సంరక్షిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. విద్యుత్ సంస్థలో ఫోరెమెన్ పని చేస్తూ భువనగిరి కార్యాలయం నుంచి 2009లో పదవి విరమణ పొందారు. పచ్చని చెట్లుపై ఆయనకున్న మక్కువే పర్యావరణ పరిరక్షణకు ఏటా మొక్కలు నాటుతున్న ఆయన తను పనిచేసిన కార్యాలయం ఆవరణంలో పదవీ విరమణ అనంతరం ఆయన నాటిన 40 మొక్కలు నేడు వృక్షాలుగా మారాయి. దేశీయ మామిడి చెట్లకు గతేడాది పూతరాగ ప్రస్తుతం కాతకొచ్చాయి. వీటితోపాటు నాటిన వేప, కానుగా, సుభాబుల్ ,అశోక, యూకలిప్టిస్ చెట్లు ఆవరణంలో నీడ నిస్తున్నాయి. రోజు ఆయన గంటపాటు పాదులు తీయడం వాటికి ఆసరాగా ఊతకర్రలు నాటడంతోపాటు నీళ్లు పోస్తున్నారు. వేసవిలో ఖాలీసీసాలను చిన్న చెట్లకు ఏర్పాటు చేసి నీటిని నింపి డ్రిప్ పద్ధతిలో నీటిని అందిస్తున్నారు. విద్యుత్తు శాఖలో ఎన్ఎంఆర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ రెడ్డి ఫోరెమెన్ గా పదవీ విరమణ పొందినప్పటికీ 76 ఏళ్ల వయసులో కూడా అత్యవసర సమయంలో నేటికీ పట్టణ విద్యుత్తు సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

# విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి


- విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 08:** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు సూచించారు. శుక్రవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా నిర్వహించారు. నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల, పోల్స్,వైర్స్ కోసం కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, అందుకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పుడు మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ సామాగ్రి తో వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయితే రిపేర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో బిగించడానికి ప్రత్యామ్నాయంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్ లను అందుబాటులో ఉంచుకోవాలి కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించాలని కోరారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య, విద్యుత్ డీఈ, ఎడిఈ,ఏఈలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్

- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ,ప్రజల సంక్షేమాన్ని కోరే ఏకైక పార్టీ బీఆర్ఎస్
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్






**తొలి అక్షరం/నందిగామ , ఆగస్టు 08:** స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, నాయకత్వ లోపం వంటి కారణాలతో ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ వైపు మలుపుతున్నారు. శుక్రవారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన కొడిచెర్ల శ్రీనివాస్, అప్పల యాదయ్య, కొడిచెర్ల వెంకటేష్, నీరటి యాదయ్య, ఏనుగొండ శేఖర్ లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే పార్టీ, నిత్యం తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అధికారాన్ని కోల్పోయినప్పటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, ఆయన లేని లోటు ప్రత్యక్షంగా కనిపిస్తుందని సామాన్య ప్రజలు సైతం చర్చించుకుంటున్నారని చెప్పారు. నర్సప్పగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు గులాబీ పార్టీలో చేరడం సంతోషకరమని, ఖచ్చితంగా వాళ్ళ ఎదుగుదలకు తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. గులాబీ పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలోనే మన ప్రాంతం అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, రైతుల సంక్షేమం ప్రగతి బాటలో కొనసాగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కాంగ్రెస్ నేతలు ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారని తెలిపారు. కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని, మరో మారు అంజయ్య యాదవ్ ను ఎమ్మెల్యేగా చేసి షాద్ నగర్ గడ్డపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నర్సప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, సత్యం, భూపాల్, శేఖర్, నాయకులు నటరాజ్, దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కాట్న శ్రీశైలం, బచ్చలి నరసింహా, కానుగు ఆనంతయ్య, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, సంగప్ప పాల్గొన్నారు.

# బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి..!

- బీజేపీ తీరుపై బీసీ జేఏసీ నేతల ఆగ్రహం.!
- బీసీలకు స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల కొరకై 42% రిజర్వేషన్ కల్పించడానికి పార్లమెంట్‌లో చట్టం చేయాలనీ డిమాండ్!



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 08:** సమాజంలో 56% పైగా ఉన్న బీసీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బీసీలకు దక్కిన వాటా చాలా తక్కువగా ఉందని రాజకీయంగా బిసిల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనేటట్లు ఉండి మారుతున్న రాజకీయ కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో 42 శాతం బీసీలకు జనాభా ప్రకారం కాకుండా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పింది దానికి అనుగుణంగానే రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును పెట్టి పాస్ చేయాలని చెప్పింది ఇక్కడ ఉన్నటువంటి బిజెపి నాయకులు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు చప్పుడు చేయకుండా ఒప్పుకొని పార్లమెంట్లో బిల్లు పెట్టి పాస్ చేయాల్సిన సమయంలో 42 శాతం లో ముస్లింలకు 10% పోతాయి అని వితండ వాదాన్ని ముందుకు తీసుకొచ్చి బిల్లు పాస్ కాకుండా చేస్తున్నారని ఈ వంకతో బీజేపీ బీసీలకు మోసం చేస్తుందనీ బీజేపీ పార్టీ బండి సంజయ్ కిషన్ రెడ్డి రామచంద్ర రావులు వాళ్ళ అసలు రూపాన్ని బీసీ వ్యతిరేకతను చెప్పకనే చెబుతున్నారని కొన్ని ముస్లిం కులాలు మైనార్టీ కులాలను బీసీలుగా గుర్తించి మీరు పాలిస్తున్న గుజరాత్ రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో రిజర్వేషన్లు ఇస్తున్నారు కదా అంటే దానికి సమాధానం లేదని బిజెపి ద్వంద వైఖరిని అవలంబిస్తుందని ఈ వైఖరిని బిజెపి ఎన్డీఏ కూటమి పార్టీలు బీసీ బిల్లులు పార్లమెంటులో పెట్టి చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 6% కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని బీజేపీ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నేతలు టీజీ శ్రీనివాస్ కర్ణకోట రవీంద్రనాథ్ కరుణాకర్ నక్క బాలరాజ్ నర్సింలు గౌడ్ యాదగిరి శ్రీధర్ ఎల్లోజి ప్రజా సంఘాల నాయకులు బిజిలి సత్యం తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**జంగోని గూడ పృథ్వి కాలనీలో హనుమాన్ దేవాలయం మొదటి వార్షికోత్సవం**

**హాజరై ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**




**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 08:** ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ పరిధిలోని జంగోనిగూడెం పృథ్వీ కాలనీలో కాలనీవాసులు ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్సీని కాలనీవాసులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. భక్తి భావం వలన ప్రజల మధ్య సన్నిహితం పెరుగుతుందని, ఈర్ష,ద్వేషం,అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని తద్వారా గ్రామస్తులందరి మధ్యాహ్నం మంచి సంబంధాలు ఏర్పడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వంకాయల నారాయణ రెడ్డి, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి,విక్రమ్ శర్మ,తుమ్మల జగన్,తుమ్మల నర్సింలు,యువ నాయకుడు శివ చారి,ఆంజనేయులు, సుధాకర్,యాదయ్య,నరేష్, పరమేష్,వెంకట్ రెడ్డి,సాగర్, అనిల్,చందు, శ్రీను,కారే శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య తలెత్తనియుద్దు

- మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, మున్సిపాలిటీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 08:** షాద్ నగర్ పట్టణంలో ప్రత్యేక ప్రణాళికతో పట్టణ వాసులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కోరారు. శుక్రవారం కమ్మదానం గ్రామ శివారులోనున్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, మున్సిపాలిటీ సిబ్బందితో మండలాలు, మున్సిపాలిటీ ల వారీగా తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..షాద్ నగర్ మున్సిపల్ పరిదిలో నీటి సరఫరాను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైన నీటి కొరత ఏర్పడినట్లయితే తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం నీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తాగునీటి మొత్తం డిమాండ్, సరఫరా సమతుల్యం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. షాద్ నగర్ పట్టణంలో కేబుల్ లైన్ కోసం తవ్వే పైప్ లైన్ అనుమతులను ఇచ్చే క్రమంలో సంబంధిత శాఖ అధికారులు జాగ్రతలు వహించాలని కోరారు. పైప్ లైన్ లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నీటి వృధాను నివారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇఇ, డిఈ, ఎఇ, మిషన్ భగీరథ ఇంట్రా డిఈ, ఏఈ, ఎలెక్ట్రిసిటీ డి ఈ, మార్కెట్ వైస్ ఛైర్మన్ బాబర్ ఖాన్, మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, జంగా నర్సింహులు, హరినాథ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు రఘు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**జంగోనిగూడ పృద్వి కాలనీ హనుమాన్ దేవాలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు**

**అంజయ్య యాదవ్ చేతులమీదుగా నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహొూత్సవం**





**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 08:** షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ జంగోనిగూడ పృద్వి కాలనీలోని హానుమాన్ దేవాలయ మొదటి వార్షికోత్సవం, నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహొూత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహొూత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులు ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కుమార్ గౌడ్, తుమ్మల జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతం..

# ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 08:** శ్రావణమాసం పర్వదిరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా జరిపించారు. మండలం కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ప్రతి ఇంట్లో మహిళలు ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని సామూహిక వరలక్ష్మి పూజతోపాటు కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పూజ అనంతరం మహిళలు ఒకరికొకరు వైనాలను ఇచ్చుకున్నారు. పలు ఆలయాలలో పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. కొబ్బరి కాయ ధర వరలక్ష్మి వ్రతం వేళ.. అన్ని డిమాండే..!.. కొండెక్కిన కొబ్బరి కాయ ధర ఎలా ఉన్నాయి ఒక కొబ్బరికాయ నలభై రూపాయల నుండి 50 రూపాయలకు మార్కెట్లోపలుకుతుంది ఈ శ్రావణ మాసంలో గత నెల రోజుల నుండి బోనాల సందడి మరియు వరలక్ష్మి వ్రతం నూతన గృహాలకు సందర్భంగా కొబ్బరికాయలకు మంచి గిరాకిలో ఉన్నాయి

# మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని నివారిద్దాం

- **హరిత మిత్ర అవార్డు గ్రహీత ద్రైద వెంకన్న**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 8:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారంజంగాల వెంకటేష్ కీర్తి దంపతుల పుత్రిక బావణ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా మానుకోటలోని పత్తిపాక రోడ్డులో శ్రీ భావణ్య తో కలసి మొక్కలు నాటించడం జరిగింది. వెంకన్న మాట్లాడుతూ రాబోయే భావితరాలకు కోసం అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మన భాద్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అన్నారు.అడవుల నరికి వెయ్యడం ఆపి అంతరించి పోతున్న జీవరాశులకు తగిన రక్షణ కల్పించే విధంగా ప్రజలు అధికారులు సహకరించినట్లు అయితే మాన భూమిని రక్షించిన వారము అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి విజయ్, బల్లెం రామ్మూర్తి, మేకల గౌతం, కోదాటి శివ, జంగాల నరేష్, జంగాల వెంకటేష్, సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధత ద్వారానే పిల్లలకి హక్కులు

**జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష**









**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 8:** జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల రక్షా భవన్ నందు దత్తత కోరే తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష మాట్లాడుతూ చట్టబద్ధ దత్తత ద్వారా పిల్లలకి అన్ని హక్కులు కలుగుతాయని, పిల్లలను ప్రేమ,వాత్సల్యంతో పెంచాలని, పిల్లలు లేని దంపతులు ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం,మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని, సంప్రదించాలని, కారా వెబ్సైట్ www .cara.WCD.gov.in నందు కావలసిన ధ్రువపత్రాలను ఆన్లైన్ లో ,రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు, కారా 2017 నియమ నిబంధనల మేరకు దత్తత వల్ల కలిగే ప్రయోజనాలను,పిల్లల పెంపకం పట్ల,వారి యొక్క సంక్షేమానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం కారా వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ దత్తత తీసుకున్న తల్లిదండ్రులు,పిల్లలకు కొంత సర్దుబాటు సమస్యలు వస్తాయని అప్పుడు పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా వారి యొక్క సంక్షేమం గురించి ఆలోచించాలని, దత్తత తీసుకునే తల్లిదండ్రులు ఆడ పిల్లలను ఎక్కువ ఎంపిక చేసుకోవడం హర్షణీయమని తెలియజేశారు.ఈకార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్ మాట్లాడుతూ పిల్లలను అమ్మడం, కొనడం కానీ చేస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని అటువంటివారు ఎవరైనా ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం ఇవ్వాలని కోరారు. బాలల సంరక్షణ అధికారి నరేష్ మాట్లాడుతూ జిల్లాలో దచ్చుట కోసం అప్లై చేసుకున్న తల్లిదండ్రులకు కారణమని గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామానికి చెందిన మంచాల రమేష్ మాధవి దంపతులు నిజామాబాద్ నుండి కారా ద్వారా దత్తత తీసుకున్న బాలుడి వివరాలను చెప్పి, దత్తత బాలుడి పట్ల చూపిస్తున్న ప్రేమ అభిమానాలను బాలుడు యొక్క సంరక్షణ కోసం తీసుకుంటున్న జాగ్రత్తల గురించి , చట్టబద్ధ దత్తత వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేసి, వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి వీరన్న , కౌన్సిలర్ రమేష్ , సోషల్ వర్కర్ వెంకన్న, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, సరోజ, సాయి ప్రభు,జిల్లాలోని దత్తత కోసం అప్లై చేసుకున్న పలువురు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రాహుల్ గాంధీ విమర్శించే స్థాయి మాలోత్ కవితది కాదు

- **మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఫైర్..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 8:** గురువారం మాజీ ఎంపీ మాలోత్ కవిత రాహుల్ గాంధీ, బీసీ రిజర్వేషన్ పై చేసిన విమర్శలను తిప్పి కొట్టిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీ, కవిత వైఖరి ఏంటో స్పష్టం చేయాలి.బీసీల మీద వల్లమాలిన ప్రేమ చూపిస్తున్న మీరు, మీ 10 సంవత్సరాల పాలనలో 35 శాతం ఉన్నటువంటి రిజర్వేషన్లను 23 శాతానికి ఎందుకు తగ్గించారు.మేము చిత్తశుద్ధితో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చి ఆ మాటకు కట్టుబడి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేశాం, దానికి సహకరించాల్సింది పోయి మా మీద విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం.బీసీ రిజర్వేషన్ పైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుకూలంగా ఉంది కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎంపీలు మరియు ఇతర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లును పాస్ చేయించాలని మా నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో ధర్నా చేస్తున్నాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాహుల్ గాంధీ రాలేదు అని వారిపై ఇష్టం వచ్చినట్టు కవిత మాట్లాడడం సరైన పద్ధతి కాదు.జార?ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ మరణించగా వారీ అంతక్రియలకు హాజరై రాహుల్ గాంధీ రాలేకపోయాడు, దీన్ని కవిత రాజకీయం చేయడం బాధాకరం.రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు.కవిత నీకు చిత్తశుద్ధి ఉంటే మీ బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, బీసీలపై ప్రేమ ఉంటే కులగణన చేస్తానన్న ప్రధాని మోడీను ప్రశ్నించు. కవిత గతం ఏంటో తెలుసుకోవాలి.రాహుల్ గాంధీ కుటుంబం నానమ్మ,తండ్రి నాటి నుండి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశం కోసం పనిచేస్తున్నారు. ఆ కాంగ్రెస్ పార్టీ పుణ్యమా మీ నాన్న రెడ్యానాయక్ సర్పంచ్, ఎంపీపీ, ఐదుసార్లు ఎమ్మెల్యే ఒకసారి మంత్రి, నువ్వు ఎమ్మెల్యే అయినావు అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యం, కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీ రాజకీయ జీవితమే లేదు.కవిత వారి తండ్రి రెడ్యానాయక్ స్వార్థం కోసం వారి ఆస్తులను కాపాడుకొనికి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కవిత నువ్వు మీ తండ్రి కాంగ్రెస్ పార్టీ లో టికెట్ కోసం ప్రయత్నించారనే విషయం మర్చిపోకు.ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ పై మీ బిఆర్ఎస్ పార్టీ స్పష్టత ఇవ్వాలి,మల్లొకసారి కవిత ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.



# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- **ప్రతి పథకం వెనకా కమిషన్ల బాగోతం**
- **ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం**
- **బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ**
- **ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు**



**తొలి అక్షరం/హనుమకొండ,ఆగస్ట్ 8:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీ సాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.



# మళ్లీ లైన్‌లోకి అనుపమ పరమేశ్వరన్

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్స్ట్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

# లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి

ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది.




గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ- ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.

# సుధీర్ బాబు జటాధార





'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నాని 'ప్యారడైజ్' నుంచి సెకండ్ పోస్టర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం శుక్రవారం సాయంత్రం నాని రెండో పోస్టర్‌ను విడుదల చేసింది. 'జడల్' అనే పాత్రలో నాని కనిపిస్తున్న ఈ పోస్టర్, ఆయన యాటిట్యూడ్‌ను స్పష్టంగా చూపిస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ పోస్టర్‌ను నాని తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, "వాడి తీరు. నేను ఒక్క అంగుళం కూడా కదలను. యుద్ధాన్ని నా వద్దకు తీసుకురండి. ఎదురుచూస్తున్నా" అని రాసుకొచ్చారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా పోస్టర్‌ను షేర్ చేస్తూ, "నా జడల్. వాడి యాటిట్యూడ్. ప్రపంచం అతనికి వ్యతిరేకంగా ఉండొచ్చు, అంతమైపోవచ్చు. కానీ వాటన్నింటినీ ఒంటరిగానే ఎదుర్కొంటాడు. మునుపెన్నడూ లేని విధంగా ఎదుగుతాడు" అని పేర్కొన్నారు. ఈ క్యాప్షన్లు సినిమాలోని పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి.సినిమాలోని ప్రతి పాత్రను రెండు పోస్టర్ల ద్వారా పరిచయం చేస్తామని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ముందుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం ఒక పోస్టర్, సాయంత్రం రెండో పోస్టర్‌ను విడుదల చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. "అందరిలో ప్రత్యేకంగా నిలవాలనుకున్నాడు. అందుకే సింహాసనంపై కూర్చోవాలని నిర్ణయించుకున్నాడు. మా నేచురల్ స్టార్ నాని బాక్సాఫీస్‌ను ఏలుతాడు" అని నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వి సినిమాస్ ధీమా వ్యక్తం చేసింది.నాని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇటీవలే ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ పర్యవేక్షణలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరించారు. ఈ సన్నివేశం కోసం విదేశీ స్టంట్ మాస్టర్లు కూడా పనిచేశారని, ఇది సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ప్రముఖ హిందీ నటుడు, 'కిల్' ఫేమ్ రాఘవ్ జుయల్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.'ది ప్యారడైజ్' చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ సహా మొత్తం ఎనిమిది భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.




# చిత్రీకరణలు ఆపాల్సిందే

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

# విడుదలకు సిద్ధమవుతున్న అఖండ-2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహా, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.




# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్



ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపేనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.